శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

జిల్లాకు మరో జాతీయ పురస్కారం

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు నేతృత్వంలో జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు చేసిన కృషికి ఫలితంగా జాతీయ ఉత్తమ మెరైన్ అవార్డు జిల్లాకు దక్కింది మత్స్య సంపద పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని త్వరలో జిల్లాకు అందజేయనుంది. వివరాల్లోకి వెళ్తే 2021-22 సంవత్సరంలో మత్స్య సంపద ఉత్పత్తి, వ్యవస్థీకృత సమగ్ర అభివృద్ధి సాధించడంలో భారతదేశంలోనే శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అత్యుత్తమ ప్రతిభ చూపించినందుకు గాను ఉత్తమ మెరైన్ జిల్లాగా ఎంపిక కాబడింది. మత్స్య సంపద అభివృద్ధి, ఆక్వా చెరువులు, గుంటల సేద్యము, రిజర్వాయరన్ల చెరువుల్లో చేపల పునరుత్పత్తి, ఫిషింగ్ హార్బరుల నిర్మాణము, ఆక్వా, మెరైన్ కల్చర్‌లలో సమగ్ర ఆధునిక పద్ధతులలో రొయ్యల, చేపల సాగు, ఫిష్ లాండ్రింగ్ సెంటర్లు, ఫిషింగ్ డ్రెస్సింగ్ సెంటర్‌ల నిర్మాణము, మార్కెటింగ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తదితర అంశాలలో దేశంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను బెస్ట్ మెరైన్ జిల్లాగా నెల్లూరు జిల్లా ఎంపిక కావడంతో ఇండియా రాష్ట్ర ప్రభుత్వం కనబరచిన కృషి జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతిలోని సూచికలు దోహదపడ్డాయి. ప్రతి సంవత్సరం నవంబరు 21వ తేదిన వరల్డ్ ఫిషరీస్ డే గా పరిగణింపబడుతుంది. బెస్ట్ మెరైన్ అవార్డు కింద రూ.3 లక్షల నగదు, ప్రశంసా పత్రము, శాలువాతో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరు చక్రధర్‌బాబును ఫిషరీస్ మంత్రి చేతుల మీదుగా సత్కరించనున్నారు.

మహాదేవునికి ఘనంగా మహా రుద్రాభిషేకం

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: బాలాజీనగర్ త్యాగరాజ కళ్యాణ మండపంలో సింహపురి ధార్మిక సంస్థ అధ్యక్షుడు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈశ్వరునికి 121 రుద్రసూక్త పారాయణాలతో శ్రీ రుద్రాభిషేకం జరిగింది. కుర్తాళ సిద్ధేశ్వరి పీఠ ఆస్థాన పండితులు మాచవోలు రమేష్ శర్మ భక్తులు తన్మయత్వం చెందే విధంగా అభిషేక క్రతువును నిర్వహించారు. 11 రకాల ద్రవ్యాలతో నయనానందకరంగా ఈశ్వరునికి అభిషేకం చేశారు. మహాభిషేకానికి ముందు భక్తులందరితో గోత్రనామాలతో సంకల్పాలు చెప్పించి స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం కల్పించడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలతో పాటు శ్రీశైల క్షేత్ర లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రమేష్‌రెడ్డి, తెదేపా సిటీ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులుంరెడ్డి దంపతులు, బిజెపి ఉపాధ్యక్షులు సురేంద్రరెడ్డి, నారాయణ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నగర ప్రముఖులు, సింహపురి ధార్మిక సంస్థ మిత్ర బృందం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. సహకరించిన మిత్రులందరికి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓవెల్-14 పాఠశాల గుర్తింపును రద్దుచేయాలంటూ వినతి

నెల్లూరు,నవంబరు19 ప్రభాతవార్త-విద్య యావత్‌సభ్య సమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై పాఠశాల పిఆర్‌ఓ చేసిన లైంగిక దాడికి శిక్షణా ఓవెల్-14 పాఠశాల గుర్తింపును రద్దుచేయ్యాలని విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. ఓవెల్-14 పాఠశాలను తనిఖీచేసేందుకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి సుబ్బారావుకు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కమిటీ నాయకులు పి.ఆదిత్యసాయి, లీలామోహన్‌లు మాట్లాడుతు నాల్గవతరగతి చదువుతున్న విద్యార్థిపై లైంగిక దాడి జరగటం సిగ్గుచేటన్నారు. ప్రజలకు సేవ చేయ్యాల్సిన పోలీసు సిబ్బంది పక్షపాత దోరణితో వ్యవహరిస్తుందని, కేవలం నిందితుడిని మాత్రమే అరెస్టు చేసి ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్నా కూడా ఆ స్కూల్ ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్‌లను అరెస్టు చేయకపోవడమే ఇందుకు ప్రత్యక్ష్యనిదర్శనమన్నారు. విద్యాసంస్థల అధినేత ఆర్.వేణు పేరుకూడా ఇందులో చేర్చాలని డిమాండ్‌చేశారు. నిందితులను అరెస్టు చేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పొరు ఆగదని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో చదువుతున్న 950మంది విద్యార్థుల భవిష్యత్‌పై కూడా విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. నాయకులు సంజయ్, మరుళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిలేశ్వర కోనలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

రాపూరు, నవంబరు 19 ప్రభాతవార్త రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులో వున్న ప్రముఖ శైవ క్షేత్రమైన సిద్ధిలేశ్వర కోనలో శుక్రవారం ఈతకు వెల్లిగల్లంతైన గూడూరుకు చెందిన వెంకట కళ్యాణ్ మృతదేహం శనివారం లభ్యమైంది. తిరుపతి జిల్లా గూడూరు నుండి6 మంది యువకులు స్వామి దర్శనానికి ఇక్కడకు శుక్రవారం వచ్చారు. అయ్యప్ప స్వామి మాల వేసుకోని వున్న వెంకట్ కళ్యాణ్ ఈత కోట్టేందుకు ఇక్కడ వున్న నీటి గుండంలోకి దిగాడు. అయితే యువకుడు ఎంత సేవటికి పైకి రాకపోవడంతో మిత్రులు రాపూరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో శనివారం ఉదయం రాపూరు పోలీసులు ఆగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్ళ సహాయంతో వెంకట్ కళ్యాణ్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాపూరు పోలీసులు తెలిపారు.

నీటి మీద మోజుతో ప్రాణాలు కోల్పోతున్న యువకులు

వెలిగోండలలో పకృతి సిద్ధంగా ఏర్పడి వున్న సిద్ధిలేశ్వర కోనకు వచ్చే భక్తులు, ముఖ్యంగా యువకులు ఈక్కడ వున్న నీటి గుండంలో పైనుండి పడుతున్న జళపాతాన్ని చూసి మోజుపడి సరదాగా ఈత కోట్టేందుకు ఇందులోకి దీగి ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కూడా అనేక పర్యాయాలు అనేక మంది యువకులు ఈతకు వెల్లి ఇక్కడ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పర్వదినాలలో రాపూరు పోలీసులు ఇక్కడ బందోబస్తు సైతం ఏర్పాటు చేసి జళపాతం వద్ద ఈతకు వెల్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికి మాముళు రోజులలో కోండలల వున్న ఈ జళపాతం వద్దకు వెలుతున్న పలువురు అత్యుత్సాహంతో లోనికి వెల్లి మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు శ్రద్ధ చూపి ఈ జళపాతం వద్ద బారికేడ్లు నిర్మించి లోనికి ఎవ్వరూ వెల్లకుండా జాగ్రత్తలు తీసుకోవలని భక్తులు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

వింజమూరు,నవంబర్19,ప్రభాతవార్త: వింజమూరు మండలంలో కాటేపల్లి, వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ అసిస్టెంట్ కమీనర్ కె.విష్ణురావ్ , ఎజి సుబ్బయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో వంటశాలలో తయారు చేసిన ఆహారపదార్థాలను పరిశీలించారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డించి వారితోపాటు ఆయన కూడా భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో ఈపథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నిర్వాహకులు పిల్లలకు రుచిగా, సుచిగా వడ్డించాలన్నారు. నాణ్యతాప్రమాణాలకు తిలోదకాలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ పెంచలయ్య, గిరి, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎంశ్రీ కి 10 పాఠశాలలు ఎంపిక

చేజర్ల, నవంబర్19 ప్రభాతవార్త: పిఎం శ్రీ పథకంలో భాగంగా మండలంలో 10పాఠశాలలు ఎంపికయ్యాయని చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. ఆదూరుపల్లిలోని ఆదూరుపల్లిప్రాథమిక పాఠశాల మెయిన్, ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకులపాఠశాల, కొల్లపనాయుడుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, నూతక్కివారికండ్రిక ప్రాథమికోన్నత పాఠశాల, మడపల్లి మెయిన్, మాముడూరు మెయిన్, నాగులవెలటూరు మెయిన్, ఓబులాయపల్లి ఎస్సీ, తూర్పుకంభంపాడు ఎస్సీ, బిల్లుపాడు ప్రాథమికోన్నత పాఠశాలలు ఈపథకంలో ఎంపికయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈపథకంలో ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయిస్తుందన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నెల్లూరు టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని గ్రంథాలయాలకు వెళ్లి వివిధ రకాల పుస్తకాలు, గ్రంథాలు చదివి ఎంతో మంది ఉన్నత స్థాయి అధికారులుగా ఎదిగారని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. మహిళలు వంటింటికే పరిమితం అన్నది ఒకప్పటి మాటని, నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి పెద్ద పీట వస్తున్నారని, తద్వారా అన్ని రంగాల్లోనూ మహిళలు ఇప్పటికే 60 శాతం చేరుకున్నారన్నారు. జిల్లా ప్రధాన గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణమ్మ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగా నివాళులర్పించారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేట జిల్లా ప్రధాన గ్రంథాలయంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ దొంతు శారద ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక నిర్వాహకులు షేక్ పర్విన్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను నిలయాలుగా మలుచుకుంటూ విజ్ఞానవంతులుగా ఎదగాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి కె.కుమార్‌రాజా, జిల్లా ప్రజా సైన్స్ వేదిక అధ్యక్షులు ఎం.సతీష్‌కుమార్, యువ లాయర్లు ఇర్ల వెంకటరమణయ్య, యోగా టీచర్ సమతా, జిల్లాలోని పలువురు గ్రంథాలయ నిర్వాహకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక పాఠకులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : జలజీవన్ మిషన్ పనులు ఏర్పాటు చేయడం వలన అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీరు రంగప్రసాద్ అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 526 సచివాలయాల్లో కమ్యూనిటీ టాయిలెట్స్‌ను ఒక్కొక్కటి 3 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం 235 నిర్మాణాలు పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సామూహిక మల విసర్జన ఎక్కడా లేదని, ప్రజలు కూడా ఇది సామాజిక దురాచారమని పూర్తిగా విశ్వసించడంతో ఎక్కడా కూడా ఆ పరిస్థితి లేదన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో తమ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతనంగా ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు ప్రభత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసకుమార్, డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

మేలు జాతి పశు ఉత్పత్తిపై రైతులు దృష్టి సారించాలి

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త కాళాయకాగొల్లు గ్రామంలో పెర్టిలిటి క్యాంపు కార్య క్రమం నిర్వహించారు. ఈకార్ యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.మహేశ్వరుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు పశుపాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా అనేక పధకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. డిప్యూటి డైరక్టర్ బిఎల్‌డిఏ సోమయ్య పెయ్యదూడలే పుట్టాలనే లక్ష్యంతోఈ సెక్సెడ్‌సేమన్ పొడి రైతులకు అందించి పశువులు ఎదకు రాగానే వాటి ద్వారా నాణ్యమైన దూడల ఉత్పత్తి చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బి మహేశ్వరుడు చేతులు మీదుగా రైతులకు పశు ఆరోగ్య కార్డులు, మినరల్ మిక్సర్ పంపీణి చేశారు. ఈపెర్టిలిట్ కా ్యంపులో సుమారు 110 పశువులకు చూడి పరీక్షలు,యదకురాని పశువులకు మందుల పంపీణి ,58 దూడలకు డివోర్‌మింగ్ లివర్‌టానిక్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడి జి ప్రసన్నాంజనేయరెడ్డి, దామమడుగు డాక్టర్ కె శివతేజారెడ్డి, యల్లాయపాళెం డాక్టర్ జె సురేష్‌బాబు, కాళాయకాగోల్లు సర్పంచ్ జ్యోతి చెన్నమ్మ, పెనుబల్లి విఎల్‌ఓ శ్రీనివాసులు,కాళాయకాగొల్లు ఆర్‌బికె హెచ్ అసిసె ్టంట్ హజరత్తయ్య, పశువైద్యసిబ్బంది మనోహార్‌రెడ్డి, సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

అల్లూరు, నవంబరు 19 ప్రభాతవార్త అల్లూరు శివాలయం దేవస్థానం వద్ద నుండి శనివారం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అయ్యప్పస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా అయ్యప్పస్వామి అలంకారాన్ని శివాలయప్రధాన అర్చకులు రఘురామశర్మ విశేష పూల అలంకరణతో చేశారు. కేరళ తప్పెట్లు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు గ్రామంలో బయలుదేరగా భక్తులు నైవేద్యాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.

అయ్యప్ప ఆలయంలో స్వాములకు 25 రోజు అన్నదానం

రాపూరు, నవంబరు 19 ప్రభాతవార్త

రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కర్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు 25 వ రోజైన శనివారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు,గంగాజలం, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం రాపూరుకు చెందిన మాదమాల నరసింహా రెడ్డి, బుజ్జమ్మ దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీ ముహావిష్ణువు ఆలయ ధ్వజస్థంబానికి అకాశ దీపం వెలిగించారు. అనంతరంస్వామి వార్ల ఆలయంలో అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వాములకు రాపూరుకు చెందిన పాలవల్లి రఘుకుమార్, ప్రమీలా దంపతులు స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు.పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యమ్రంలో పాల్గొని పూజలు నిర్వహించి బిక్ష స్వీకరించారు.

త్వరలో నాలుగో విడత విద్యా దీవెన

నెల్లూరు టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త: త్వరలో నాలుగో విడత విద్యాజీవన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించ ఉన్నారని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ ఉపసంచాలకులు వై.వెంకటయ్య తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సాంఘిక సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు శనివారం ఎన్‌పిసిఐ పెండింగ్‌లోని వాటిని పరిశీలించామని అన్నారు. అలాగే సి.యస్.యస్. బ్యాంకు తల్లి పేరు మ్యాచ్ కాని సచివాలయములకు అలాట్ చేసిన కోఆర్డినేటింగు అధికారులు వారికి కేటాయించి ఉన్న సచివాలయములకు స్వయంగా వెళ్లి సంబంధిత సచివాలయ డబ్ల్యూఈఎస్/డబ్ల్యూఈడీపీఎస్‌లతో మాట్లాడి పెండింగు క్లియర్ చేయించి సంబంధిత స్క్రీన్ షాట్ ఈ కార్యాలయమునకు తప్పనిసరిగా పంపాలని ఆదేశించడం జరిగిందన్నారు.

కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం

పెంచలకోన(రాపూరు), నవంబరు 19 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

హౌసింగ్ డే గా ప్రతి శనివారం సమీక్షలు

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 18, ప్రభాతవార్త: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రతి శనివారం నాడు హౌసింగ్ డే సమీక్షలు నిర్వహిస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 53వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌లను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్దిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్‌ల నిర్మాణ పనుల్లో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తిస్తూ, అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

విద్యుత్, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ విభాగం డీఈ, ఏఈ, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గంధమహోత్సవానికి మేకపాటి విరాళం

ఉదయగిరి నవంబర్ 19 ప్రభాతవార్త ఉదయగిరిలోని కోన కాలువ దగ్గర వున్న హజరత్‌మహబూబ్ సుభానిగంధమహోత్సవం ఆదివారం నాడు ఘనంగా జరపబడుతుందనికమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుఈనెల 20 వ తేది ఆదివారం జరిగే గంధమహోత్సవానికి ఎమ్మెల్యే మేకపాటిని యోజవకర్గ ప్రచార కమిటి కార్యదర్శి శాంతకుమారి 60 వేలు విరాళంఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఎమ్మెల్యేని క్యాంపు ఆఫీసులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్దాని, మూర్తుజా, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఓటమి భయంతో వైసిపిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు

బిట్రగుంట, నవంబరు 19 ప్రభాతవార్త రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికలలో ఓటమి భయంతో వైసిపి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ విమర్శించారు. మండల వైసిపి కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలలో మొసలి కన్నీరు కార్చినంత మాత్రాన సానుభూతితో గెలవలేరని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల వల్ల మళ్లీ ఆయనే సియం అవుతారని జోస్యం చెప్పారు. మాజీ సర్పంచ్ పి.అంకులయ్య, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, వైసిపి నేత మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త సేవా సంస్థ పేద పిల్లలను సంరక్షించడం అభినందనీయం

కావలి, నవంబరు 19 ప్రభాతవార్త సంయుక్త సేవా సంస్థ పేద పిల్లలను సంరక్షించడం ఎంతైనా అభినందనీయమని కావలి పట్టణ బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు, డాక్టర్ బి.సతీష్‌కుమార్‌లు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం పేద పిల్లలకు విద్య, వైద్యం, సంరక్షణలో భాగంగా 18 మంది పేద పిల్లల సంరక్షణకు నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసులో వెయ్యి రూపాయలు నగదు డిపాజిట్ చేసిన పుస్తకాలు అందజేశారు. అలాగే పేద విద్యార్థికి అవసరమైన కాలేజి ఫీజు, పరీక్ష ఫీజుకు 3 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన బెజవాడ ప్రకాష్‌రావు, డాక్టర్ బి.సతీష్‌కుమార్‌లు మాట్లాడారు. తాము కూడా కొంత మంది పేద పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకోవడం జరిగిందన్నారు. పేద పిల్లలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా విద్య, వైద్యం, సంరక్షణ వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ మాట్లాడుతూ గత నెలలో పది పిల్లలను సంరక్షణకై తీసుకున్నామన్నారు. ఈ నెలలో 8 మంది పిల్లలను సంరక్షణకు తీసుకోవడం జరిగిందన్నారు. బెజవాడ ప్రకాష్‌రావు ముగ్గురు పిల్లలను, డాక్టర్ బి.సతీష్‌కుమార్ ఒకరిని, వెంకటేశ్వర్లు ఇద్దరిని, చిన్నారి కొత్త సంజనాకృష్ణ ఇద్దరిని సంరక్షణకై తీసుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. పేద పిల్లల సంరక్షణకు ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సంరక్షణకై తీసుకున్న పేద పిల్లల్లో ఒకరైన మంజుల పుట్టిన రోజు సందర్భంగా కొత్త బట్టలు అందించి కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం, సామాజిక కార్యకర్త యం.మాల కొండారెడ్డి, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆకుల రమ ణయ్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

గుడ్లూరు, నవంబరు 19, ప్రభాతవార్త గుడ్లూరులోని గ్రంథాలయంలో జాతీయ మహిళా దినోత్సవం, మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు ఎల్.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. మహిళా పోలీసు విష్ణుప్రియ, చిమిడిపాడు సచివాలయం మహిళా పోలీసు సీహెచ్‌లక్ష్మి, బసిరెడ్డిపాలెం మహిళా పోలీసు కుమారి, జి.అనురూప పాల్గొని ప్రసంగించారు. దిశ చట్టం, మహిళా సాధికారిత గురించి వివరించారు. గ్రంథాలయాల విశిష్టతను వివరించారు.

గ్రంథాలయంలో దిశ చట్టంపై వ్యాసరచన పోటీలు

ఉలవపాడు, నవంబరు 19, ప్రభాతవార్త 55వ జాతీయ గ్రందాలయ వారోత్సవాల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు దిశ చట్టం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో మొత్తం 185 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఈ వారం పాటు జరిగిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు వేడుకలలో బహుమతులు అందజేస్తారు. ఈ వారం పాటు గ్రంథాలయానికి పంపించిన, పోటీలలో పాల్గొన్న భావితరాల భవిష్యత్తు కలిగిన విద్యార్థులకు పేరు, పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం ఉదయం 10గంటలకు జరగబోయే ముగింపు వేడుకలను కూడా జయప్రదం చేయాల్సిందిగా గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు కోరారు.

మాలకొండ ఆదాయం రూ.9లక్షలు

వలేటివారిపాలెం నవంబరు 18, ప్రభాతవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.9,12,093మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.11,100లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,680లు, వివాహాల నిర్వహణ వలన రూ.2,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.35,225లు, వాహనపూజల వలన రూ.2,400లు, ప్రత్యేకదర్శనం రూ.2,52,700లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,130లు,రూముల అద్దెలు రూ.28,830లు,కవర్లు అమ్మకం వలన రూ.7,950లు,అన్నదానం నిమిత్తం రూ.3,31,152లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,00,310లు విరాళాలు 20,616లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.అదేవిధంగ లింగసముద్రం మండలం రామకృష్ణాపురంకు చెందిన సుమారు 13కి ్వంటాల్ బియ్యంను స్వామివారికి బహుకరించారు.

సుపరిపాలనే ముఖ్యమంత్రి ధ్యేయం

వలేటివారిపాలెం నవంబరు 19, ప్రభాతవార్త ప్రజలకు సుపరిపాలన అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని కందుకూరు శాసన సభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం 'గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో బాగంగా ఆయన కాకర్లపాలెంలో ప్రతి కుటుంబాన్ని సందర్శించారు. ఉదయం 8.30గంటల నుంచి 11.30వరకు ఆయన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల సుఖప్రదమైన జీవితానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలును క్షేత్రస్థాయిలో ప్రతి గడపలోని అర్హులకు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామముతోపాటు,ఎస్సీ కాలనీవాసులు సైడు కాలువులు లేనందున డ్రైనేజి సమస్య బాగా పీడిస్తుందని, పించను ఇప్పించాలని, పక్కాఇళ్లు మంజూరుచేయాలని తదితర సమస్యలను వివరించారు. ఇప్పటివరకు డ్రైనేజి సమస్యను పరిష్కరించకపోవడంపై స్థానిక నేతలను తప్పు పట్టారు.గతంలో పనిచేయనందున నిధులు వెనక్కి పోవడాన్ని గుర్తుచేశారు. ఇప్పటికైనా అందుబాటులో గల నిధులతోటి వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు.జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ మౌనిక, సర్పంచ్ ఇరపని సతీష్,ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర,సిహెచ్.యానాది,ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఎమ్మార్వో సుందరమ్మ, ఏఈలు గోపిచంద్, శ్రీనివాసరావు,మధుబాబు,కార్యదర్శి అనిల్ కుమార్‌తో పాటు వైసీపీ సీనియర్ నేతలు పరిటాల వీరాస్వామి,అనుమోలు లక్ష్మినరసింహం,అనుమోలు వెంకటేశ్వర్లు, ఇంటూరి హరిబాబు, ఇరపని అంజయ్య, గురిజాల కిష్టయ్య, యాళ్ల కిషోర్‌రెడ్డి,రోళ్లపాడు వేణుగోపాలరెడ్డి,సర్పంచ్‌లు ఓబులకొండయ్య, వింజం వెంకటేశ్వర్లు, అదేవిధంగా పోకూరు నుంచి చెన్నయ్య,డీలరు లింగాబత్తిన మాల్యాద్రి,పర్రి అంకయ్య, మద్దాలి రామారావు, కంచర్ల బాలాజి, శాకవరం నుంచి వడ్డమూడి నరసయ్య, సొసైటీ ప్రసిడెంటు వడ్లమూడి రమేష్, డీలరు నవులూరి రత్తయ్య, బాపతు మాలకొండారెడ్డి, డేగా బుజ్జి, పెగడా వెంకటేశ్వర్లు, ఎల్లయిసీ మాల్యాద్రి, పెయ్యల మల్లిఖార్జున,చొడబోయిన రమణయ్యలు ఉన్నారు.

మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ చేయూత

కందుకూరు,నవంబర్19,ప్రభాతవార్త బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థినీలు బాగా చదువుకుంటున్న వారికి కెనరాబ్యాంక్ ఆర్థిక చేయూతఇచ్చేందుకు ముందుకు వచ్చింది.మెరిట్ స్కాలర్‌షిప్‌ల పేరుతో ఆ బ్యాంక్ సిబ ్బంది ప్రథమ శ్రేణిలో చదువుతున్నవారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పారు.బ్యాంక్ 117వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్‌బాలికల ఉన్నత పాఠశాలలో మెరిట్ స్కాలర్‌షిప్‌లను సీనియర్ మేనేజర్ టి.రాహుల్ అందజేశారు.5,6,7తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలకు 2,500చొప్పున అందించడం జరిగింది.8,9,10 చదువుతున్న మరోముగ్గురు బాలికలకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు శనివారం మేనేజర్ అందించారు.ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ మేనేజర్ ఎం.ప్రదీప్,పాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయులు,విద్యార్థినీలు హాజరైయ్యారు.

విస్తతస్థాయి సమావేశానికి హాజరైన కందుకూరు టిడిపి నేతలు

కందుకూరు,నవంబర్19,ప్రభాతవార్త రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో శనివారం టిడిపి నేతల సమావేశం నిర్వహించారు.మాజీముఖ ్యమంత్రి,జాతీయ పార్టీ అధ్యక్షులు ఎన్.చంద్రబాబునాయుడు ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యేలు దివిశివరాం,పోతల రామారావు కూడా హాజరైయ్యారు.తెలుగుదేశం పార్టీ భలోపేతం చేయడానికి చంద్రబాబు నేతలకుమార్గదర్శకం చేశారు.నెల్లూరు,ప్రకాశం జిల్లా తెలుగుదేశం నేతలు పెద్దఎత్తున హాజరుకావడం జరిగింది.ఈసందర్భంగా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో నేతలుపని చేస్తామని చెప్పారు.కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఈ దఫా గెలువబోతున్నట్లు ఆయనఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చి అవినీతికిపాల్పడి ఆ సొమ్మును విమానాల ద్వారా తరలిస్తున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో కందుకూరు నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు,సీనియర్ తెలుగుదేశం నాయకులు హాజరైయ్యారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఇర్ల

నెల్లూరు టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త: భారతదేశం తొలి మహిళ ప్రధాన మంత్రి అయిన దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళా దినోత్సవం జరుపుకోవడం హర్షదాయకమని యువ లాయరు, బహుజన ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట జిల్లా ప్రధాన గ్రంథాలయంలో జరిగిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మకి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో మెరుగైన వసతులు ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజ్ రోడ్లు, వీధి దీపాలు తదితర వసతులు కల్పించాలని కోరారు. అలాగే బస్సులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో జరిగిన వారోత్సవాల్లో వెంకటరమణయ్య మ్యు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దొంతు శారద, స్మైల్ ప్యూర్ శారీస్ వ్యవస్థపక నిర్వాహకురాలు షేక్ పర్వీన్ తదితర మహిళలకు వెంకటరమణయ్య మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నెల్లూరు టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త: భారతదేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ మరియు రత్నమ్మ చారిటబుల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగరంలోని సంతపేట నందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా స్థానికులు, చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉప కార్మిక కమిషనర్ డాక్టర్ రాచపాళెం రఘు మాట్లాడుతూ నవంబరు 19వ తేది దేశమంతటా ప్రజలు జాతీయ సమగ్రతదినోత్సవంగా జరుపుతారని తెలిపారు. పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ దేశ ప్రతిష్టను ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసి, దేశ ప్రజలచే అమ్మగా పిలిపించుకుంటున్నారని వివరించారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని మహిళలు అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శౌరీలు, రచయిత అలహరివెంకటేష్, స్థానికులు, చిన్నారులుపాల్గొన్నారు.

మారంరెడ్డిపల్లిలో ప్రపంచ మరుగుదొడ్ల అవగాహన ర్యాలీ

సీతారామపురం నవంబర్ 19 ప్రభాతవార్త ప్రజలు తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్లనే వాడలని మారం రెడ్డిపల్లిసర్పంచ్ గాజులపల్లి భారతీ చంద్రారెడ్డి సూచించారు.శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగావారు మారంరెడ్డి పల్లి గ్రామం నందు ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం మాట్లాడుతు గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబం వ్యక్తి గత మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రపంచ మంతా దృష్టి సారించిన సందర్భంలో మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యాది రహిత కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చునని అన్నారు. పంచాయితీ కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు తదితరులు పాల్గొన్నారు.

అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులను ఆదుకోండి

నెల్లూరు నవంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం సరైన భవనాలు లేక చలితో, కండుపు నిండా భోజనం లేక అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులను ఆదుకున్న తరువాత మీకు కలలు కంటున్న అందమైన హాస్టల్ భవనాలకు తీరిగ్గా నిర్మించుకోవచ్చని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి జగన్, ప్రభుత్వానికి సూచించారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాయంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమ్మల్లా ఆధ్యర్యంలో సంక్షేమ హాస్టల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చేజర్ల పాల్గొన్నారు. వైసీపీ పాలనలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూరమయ్యారన్నారు. చాలిచాలని మెస్ చార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారని చేజర్ల ఆరోపించారు. దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు చేస్తున్న ఆర్తనాధాలు జగన్‌కి వినిపించలేదని మండిపడ్డారు. వారానికి 3రోజులు చికెన్‌తో కూడిన భోజనం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకుఊ అందించిన ఘనత చంద్రబాబుదన్నారు. పెరిగే నిత్యావసర ధరకలు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను ప్రతి ఏడాది పెంచాలని గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 82ను వైకాపా గాలికొదిలేసిందన్నారు. నాడు-నేడు ద్వారా అందమైన భవనాలు కట్టిస్తామని బూటకపు వాగ్దానాలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. హాస్టళ్ళు ప్రారంభించి ఐదు నెలలు గడచినా విద్యార్థులకు ఇంత వరకు యూనిఫాంలు, దుప్పట్లు, కార్పెట్లు ఇవ్వలేదని చేజర్ల ఆరోపించాడు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మెస్ చార్జీలు, దుప్పట్లు, కార్పెట్లు, ఇచ్చి, తక్షణమే కొత్త భవనాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నేతలు షేక్.వసీం, రమేష్‌రెడ్డి, వెంకయ్య, మాచర్ల.తేజ, నవీన్ కుమార్, నౌషాద్, సుధీర్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దిశచట్టంపై అవగాహన

విడవలూరు నవంబర్ 19 ప్రభాతవార్త మండలకేంద్రమైన విడవలూరు గ్రందాలయంలో శనివారం గ్రంధాల ఉద్యమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు దిశచట్టం, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం లైబ్రరియన్ నిరూప ఆద్వర్యంలో నిర ్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పాంశాలల నుండి వచ్చిన విద్యార్థినిలు తల్లిదండ్రులు కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్ఐ బాస్కర్‌బాబు,శ్రీలేఖ,రమ్య,రూప,ఎన్‌జివో శేఖర్, పాల్గొన్నారు.

వేదగర్భ పాఠశాలలో మహిళా ఆరోగ్య వికాస్

సీతారామపురం నవంబర్ 19 ప్రభాతవార్త స్థానిక వేదగర్భ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనములతో వికాస తరంగణి వారి ఆద్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 127 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈకార ్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ వైసిపి రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ కార్యదర్శి పిసి అల్లూరు రాజు,ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య, పాఠశాల కరస్పాండెంట్ బొల్లు రామోహన్,తదితరులు పాల్గొన్నారు.

వీరినారి ఝూన్సీ లక్ష్మీభాయి జయంతి వేడుకలు

ఇందుకూరుపేట నవంబర్ 19 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు పినాకిని గాంధీజి సత్యగ్రాహ ఆశ్రమంలోశనివారం వీరినారి ఝూన్సీలక్ష్మీభాయి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగాకోర్‌కమీటి సభ్యులు గంపల మంజూల లక్ష్మీభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీర మహిళ అని ఆమె కొనియాడారు. మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు రేవతి మాట్లాడుతు పరిపూర్ణ నారీకి అర్ధం దేశభక్తి,బుద్ధికుశలత,ధైర్యసాహసాలు అన్ని రంగరించుకున్న మణిరత్నం ఝూన్సీలక్ష్మీభాయి అని అన్నారు.ఈకార్యక్రమంలో కుట్టు శిక్షణ విద్యార్థులు, ఆశ్రమ ఇన్‌చార్జి సాయి మనోజ్,ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

కావలి, నవంబరు 19 ప్రభాతవార్త మనో వికోసానికి తోడ్పడై పుస్తక పఠనాన్ని విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలని జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల టెంపో గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానసిక పరిణితి కోసం విద్యార్థులు పుస్తకాలు చదవాలని దీని వల్ల మనస్సులో ఆలోచన వైశాల్యం పెరుగుతుందన్నారు. సత్యాన్వేషణకు కేంద్రం గ్రంథాలయమని గొప్ప పుస్తక సంపద కలిగిన జవహర్ భారతి గ్రంథాలయాన్ని నిత్యం విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలోని విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్లు డాక్టర్ డి.వెంకట్రావు, కె.బ్రహ్మానందం,లైబ్రరీ సిబ్బంది పి.మేఘరాజసింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అంశంపై క్విజ్ పోటీలు, పుస్తక ప్రదర్శన

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో గ్రందాలయ అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. వారిలో గెలుపొందిన జట్లకు విశ్రాంత ఉపాధ్యాయులు నాగార్జున చార్యులు,పబ్బు నిరాలంబ మూర్తి బహుమతులుగా మంచి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నూలనూతల శ్రీదర్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల దినోత్సవ ర్యాలీ

బిట్రగుంట, నవంబరు 19 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో శనివారం స్వచ్ఛత రన్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల ఉపయోగం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఇవోపిఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషా, గ్రామ ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు,వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు. ర్యాలీలో మరుగుదొడ్ల ప్రాధాన్యత గురించి ప్లెకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ని తనిఖీ చేసిన ఎంపిడివో



బిట్రగుంట, నవంబరు 19 ప్రభాతవార్త బోగోలు మేజర్ పంచాయతీలో బిట్-1 సచివాలయంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ని ఎంపిడివో రేవూరు గోవిందరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2010-16 మధ్య ఆధార్‌కార్డు పొందిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా తమ ఆధార్‌ని అప్‌డేట్ చేసుకో వాలని సూచించారు. అనంతరం బోగోలు బిట్-3 సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను ఆయన పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీశారు. మణికంఠనగర్‌లో వర్షపు నీరు నిల్వ వుండటాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజర్ విధానం కీలకం

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని ఎన్ఆర్ జిఎస్ కార్యాలయాన్ని ఎపిడి మృదుల పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజర్ తప్పకుండా చేయాలని ఆమె తెలిపారు.ఎన్ఎంఎం ఎస్ హాజర్ విధానంపై మేట్‌లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుండి6 గంటలకు హాజర్ పోటో పెట్టాలని రెండోపోటో మొదటి పోటో తీసిన నాలుగు గంటలకు తప్పనిసరిగా తీయాలని ఆమె సూచించారు. 12 గంటలలోపు హాజర్ పూర్తి చేయాలని ఆమె వివరించారు.ఒక్కోక్క కుటుంబానికి 100 పనిదినాలు ఖచ్చితంగా కల్పించాలని అన్నారు. పనికోరిన వ్యక్తికి తప్పనిసరిగా పని కల్పించాలని ఆమె చెప్పారు. జగనన్న కాలనీలోని ఇండ్ల నిర్మాణంలో లబ్దిదారులకు 90 రోజులు పనిదినాలు ఇస్తున్నట్లు ఆమె పేర్కున్నారు. ఈకార్యక్రమంలో ఎపిఒ రాజశేఖర్, టిఎ సూరజ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎస్వీపాళెంలో రీసర్వేపై గ్రామసభ

బిట్రగుంట, నవంబరు 19 ప్రభాతవార్త బోగోలు మండలం సిద్దవరపు వెంకటేశ్వరపాళెం గ్రామంలో శనివారం రీసర్వేపై తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. రీసర్వే జాబితాలో ఏవైనా పొరపాట్లు వుంటే సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో పలు రెవెన్యూ సమస్యలపై ఆయన స్పందించి పరిష్కరించేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సైడు కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పోస్టాఫీస్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.సైడు కాలు వలో ఒ వ్యక్తి బోర్ల పడి మృతి చెంది వున్నాడు.స్థానికులుఈ సమాచారం పోలీసులకు అందించారు.విషయంతెలిసిన వెంటనే ఎస్ఐ వీరప్రతాప్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు గళ్ల చొక్కా,నల్లప్యాంటు వేసుకొని వున్నాడు.మృతికి గల కారణాలు తెలియరాలేదు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రత్నం స్కూల్‌లో బాలలదినోత్సవ వేడుకలు

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం రత్నం స్కూల్‌లో బాలలదినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం కోలహలంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు పలు రకాల నృత్య ప్రదర్శనలు చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతి క కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఇండియన్‌రెడ్ క్రాస్ హాస్పటల్ నెల్లూరు వారి సౌజన్యంతో గుత్తి కొండ శ్రీరాములు డిగ్రీ కాలేజిలో క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ టి లక్ష్మీ క్యాన్సర్ గురించి మాట్లాడుతు క్యాన్సర్ అనేది ప్రమాదకరమైన వ్యాధికాదు అని తెలిపారు. క్యాన్సర్ ఎక్కువగా స్త్రీలలో రావచ్చు పురుషులలో తరచుగా రావచ్చునని తెలిపారు. క్యాన్సర్ రావడానికి జింకుపుడ్, కెమికల్ పదార్థాలు ప్లాస్టిక్ వాడడం కూల్‌డ్రింక్స్,పొగాకు నమలడం తదితర కారణాల వల్ల రావచ్చునని అన్నారు. స్త్రీలలో ఎక్కువగా రొమ్ముభాగం,గర్భాశయం నందు రావచ్చునని కనుక స్త్రీలు ప్రతి అవయవం ప్రతి నిత్యం గమనించుకోవాలని అన్నారు. క్యాన్సర్ నివారించుటకు ఆకుకూరలు, బెండకాయలు, టోమాటో, కెమికల్స్‌లేని పదార్థాలు వ్యాయామం చేయడం వల్ల క్యాన్సర్ రాదు అని తెలిపారు. క్యాన్సర్‌కి కొత్త రకమైన వ్యాక్సిన్ రావడం జరిగిందని తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో నర్స్ పి పద్మజ,ప్రిన్సిపల్ ఎవి చిరంజీవి, వెంకటేశ్వర్లు, ఎ.ఒ ప్రసన్న,ఎన్ఎస్ఎస్ పిఒ వెంకటేశ్వర్లురెడ్డి, కె అంకయ్య, విద్యార్థులు ,అద్యాపకుల పాల్గొన్నారు.

మేలైన సాగుయాజమాన్య వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

కావలి రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త మేలైన సాగు యాజమాన్య వ్యవసాయ పద్ధతులపై కావలి సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయ ఆవరణలో శనివారం కావలి ఎడిఎ కె.కన్నయ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రస్తుతం వ్యవసాయ సాగు పద్ధతులలో వున్న ఉత్పత్తిపరమైన సవాళ్లు, ఆదాయపరమైన సవాళ్లు,వాతావరణం అనిశ్చితికి పరిస్థితులు, ఆరోగ్య పరమైన సవాళ్లు, సేంద్రీయ సాగు ద్వారా దృఢీకరణ చేయు విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కావలి ఎడిఎ కె.కన్నయ్య, కందుకూరు ఎడిఎ యం.శేషగిరి, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ జి.లక్ష్మీమాదేవి, శాస్త్రవేత్తలు ఓబయ్య, సురేఖరాణి తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో రబీ సీజన్‌లో సాగుచేయు ముఖ్యమైన పంటలు అయిన వరి, వేరుశనగ పంటలలో మేలైన సాగు యాజమాన్య వ్యవసాయ పద్ధతులపై శాస్త్రవేత్తలు వివరించారు. వరిలో దుక్కులు, రకాల ఎంపిక, విత్తనశుద్ధి, జీవన ఎరువులు, వినియోగం సరైన సమయంలో నాట్లు వేయుట, ఎరువులు, సమగ్ర సస్యరక్షణ చర్యలు వివరించారు. వేరుశనగ పైరులో వేసవిలోతు దుక్కులు, విత్తన మోతాదు, విత్తన శుద్ధి, కంచె పైరులు వేసుకోవడం, లింకా కర్షక బుట్టల ఏర్పాటు, జిప్సం వాడకంపై శిక్షణ ఇచ్చారు. దృఢీకరణం చేయు పద్ధతులను వెంకట్ తెలియజేశారు.వ్యవసాయాధికారులు లలిత, విజయలక్ష్మి,రహీం,వేణు, ప్రసాదరావు, అన్ని ఆర్‌బికెల గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

అనాధ దంపతులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

కావలి, నవంబరు 19 ప్రభాతవార్త కావలి పట్టణ కచ్చేరిమిట్ట ఫైరాఫీసు గోడ పక్కన నివాసం వుంటున్న నిరుపేద అనాధ వృద్ధ దంపతులకు హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గౌరవ సలహాదారు సిరాజ్ మొగల్‌లు మాట్లాడారు. గత కొన్ని నెలలుగా వృద్ధ దంపతులు ఎటువంటి ఆధారం లేకుంగా పట్టలు కట్టుకొని నివాసం వుంటున్న విషయాన్ని తెలుసుకున్నామన్నారు. ఈ చలికాలంలో కనీసం వారి వద్ద దుప్పట్లు కూడా లేనందున దుప్పట్లు, పండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చేవూరు ప్రభయ్య, జాగర్లపూడి సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెరగాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఏజెన్సీకి సూచించారు. అదేవిధంగా భోజనం అందించే ప్రాంతం తప్పనిసరిగా శుభ్రతగా ఉండడమే కాకుండా భోజనం వడ్డించే వారు చేతికి గ్లౌజులు తప్పక వేసుకోవాలని ఈ సందర్భంగా ఏజెన్సీకి సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో పయనించాలి

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య సమపార్జన కొరకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవడమే కాకుండా వారి అడుగుజాడల్లో నేటి యువత పయనించాలని ఎంపీటీసీ సభ్యురాలు కె. రజిత తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో శనివారం 55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలన్నారు. దీని వలన వారి మేదస్సు మరింత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళామణులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, రిటైర్డ్ లైబ్రేరియన్ జె. యానాదిరెడ్డి, కె. శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, సత్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి శంకుస్తాపన

వరికుంటపాడు,నవంబర్19,ప్రభాతవార్తః నాడు,నేడు పదకంలో భాగంగా విరువూరు ఉన్నతపాఠశాలలో నూతనంగా మంజూరైన నాలుగు అదనపు తరగతుల గదుల నిర్మాణానికి శనివారం ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఆధ్వర్యంలో శంకుస్తాపన కార్యక్రమం నిర్వహిం చారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు, నేడు పదకం ప్రభుత్వ పాఠశాలలకు ఒక వరం లాంటిదని సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోదన జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు,భ్యాగులు అన్నిరకాల వసతులు అందిస్తున్నారన్నారు.ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాదిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో వెల్‌ఫేర్ అసిస్టెంటు మల్లికార్జున,వై.కా.పా నేత కాలే.రమేష్ ఉపా ద్యాయులు శేషాద్రి,హజరత్,మాల్యాద్రి పాల్గొన్నారు.

మణికంఠుడి నామస్మరణతో పులకించిన జలదంకి

జలదంకి,నవంబర్19,ప్రభాతవార్తః మణింఠుడి నామస్మరణతో జలదంకి పులకరించింది.శబరిగిరీసుడే పరవశించేలా వందలాదిమంది అయ్యప్పమాలధారణ భక్తులు పడిపూజనిర్వహించా రు.స్వామి యేశరణ మయ్యప్ప అన్న నామంతో స్తానిక జానకి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.శనివారం ఈఆధ్యాత్మిక కార్యక్రమం కన్నులపండుగగా నిర్వహించారు.కార్తీక మాసమంటేనే హరిహరసుతుడి మాల ధారణ,పడిపూజలు వంటివాటితో జలదంకిలో భక్తిభావం ఆనవాయితి.ఈక్రమంలోనే మద్దెనిమిదిమెట్ల పూజ నేత్రపర్వంగా సాగింది.గురుస్వాములు ముందుండి నడిపించిన గణపతి,సుబ్రమణ్యేశ్వరస్వామి,లక్ష్మీదేవి అయ్యప్పల పూజా విధానం ఎంతగానో పరవశింపజేసింది.భక్తుల ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి.ఎరిమేలినృత్యంలో రెట్టించిన ఉత్సాహంతో భక్తులు కదం తొక్కారు.అనంతరం శయనహారతి ,హరివరాసనం వంటివి ఆలయ పూజారి శతీష్‌శర్మ సాంప్రదాయ బద్ధంగా చేశారు.ఈమూడార్లమెట్ల కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.

కన్వీనర్ ఎంపికలో సందిగ్ధత

వరికుటపాడు,నవంబర్19,ప్రభాతవార్తః వరికుంటపాడు వై.సి.పి మండల కన్వీనర్‌గా ఎర్రా.చినబ్రహ్మయ్యను ఎం.ఎల్.ఎ మేకపాటి.చంద్రశేఖరరెడ్డి ప్రకటించిన నేపద్యంలో శనివారం అనేక మలుపులు చోటుచేసుకున్నాయి.కన్వీనర్‌గా బ్రహ్మయ్యను ప్రకటించారని వరికుంటపాడులో సంబరాలు జరుపగా అనంతరం గంటలోనే ఆప్రకటనను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఎం.ఎల్.ఎ కార్యలయం సోషల్‌మీడియాలో ప్రకటించడంతో మండలంలో వై.కా.ప శ్రేణుల్లో అయోమయ పరిస్తితి నెలకొంది.ఈరాజకీయ చదరంగంలో వై.సి.పి మండల కన్వీనర్ ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పటికే మండలంలో అదికారపార్టీలో రెండువర్గాలు విడిపోయి వుండడం నేడు మరొక వర్గం తయారవడం విశేషం.ఏది ఏమైనా మండల కన్వీనర్ పదవి అధికార పార్టీకి నలనొప్పిగా మారివుంది.

ఆకట్టుకున్న ర్యాలీ

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం నుంచి కోవూరు పురవీధుల గుండా శనివారం చేపట్టిన ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఆరుబయట బహిరంగ మల విసర్జన సామాజిక దురాచారమని, ఇప్పటికే ప్రజల్లో దీనిపై మార్పు కూడా వచ్చిందన్నారు. ఇంకా అక్కడక్కడ ఇది కొనసాఉతుందని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సహకరించాలన్నారు. కోవూరు మండలాన్ని ఆదర్శంగా ఉంచేలా ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోవూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్లకార్డులు చేబూని ఈ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్, ఈఈ శ్రీనివాసకుమార్, డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, కె. ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

మహనీయుల జీవిత చరిత్రలను చదవడం అలవాటు చేసుకోవాలి

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : డిగ్రీ కళాశాల విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను చదవడం వలన ఉన్నతమైన ఆదర్శాలను అలవరుచుకోవచ్చని డాక్టర్ ఓ.శేషయ్య తెలిపారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతమైన స్థితికి పరివర్తన చెందాలన్నారు. ప్రధానంగా ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ, విశ్వాసం, బాధ్యత, పట్టుదల తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగాసనాలు వేయడం వలన సంపూర్ణమైన ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్, గ్రంథాలయ అధికారి డాక్టర్ నరమల ప్రభాకర్‌లు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

రెండో విడత పాఠ్య పుస్తకాల పంపిణీ

కోవూరు, నవంబరు19 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రెండవ విడత వచ్చిన పాఠ్య పుస్తకాలను శనివారం మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పర్యవేక్షణలో ఆయా పాఠశాలల సీఆర్‌పీలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత వచ్చిన పుస్తకాలన్నింటినీ అన్ని పాఠశాలలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు ,ఉపాధ్యాయులు ఉన్నారు.

సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

ఉదయగిరి నవంబర్ 19 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బిజ్జంపల్లి గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేకర్‌రెడ్డి,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారితో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ సచివాలయాలలు గ్రామాభివృద్ధికి ఎంతగానో దోహద పడు తున్నాయని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు తమ అవసరాల నిమిత్తం మండల అదికారుల చుట్టు తిరిగే పనిలేకుండా వారిగ్రామాలలోనే వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని అన్నారు. అనంతరం బండగాని పల్లి,బిజ్జంపల్లి,గ్రామాలలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వ పథ కాల కరపత్రాలను ప్రతిఇంటికి చేరవేస్తు జగనన్న అభివృద్ధిని కొనియాడుతు మరొకసారి జగనన్నను సిఎం చేసుకోవాల్సిన బాద్యత మనమీద ఉందని అన్నారు.వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ ర్యాలీ

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా రేబాల గ్రామ పంచాయి తీలో డిపిఒ ధనలక్ష్మీ ఆధ్వర్యంలో, ఆర్‌డబ్ల్యూస్ ఎస్ఇ , ట్రైనీ డిపిఒ ,సర్పంచ్ లఘంతోటి భాగ్యలక్ష్మీ ,విఒపిఆర్‌డి శ్యామ్ ,సెక్రటరీ శ్యామ్ సుందర్,విదా ర్యర్దులు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లతో కలిసి, పెద్ద ఎత్తున గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఒ ధనలక్ష్మీ మాట్లాడుతు ప్రతి ఒక్కరు మరు గుదొడ్డిని ఉపయోగించాలని ఆమె సూచించారు.ఆరు బయట మలవిసర్జన రోగాలకు కారణమని ఆమె స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరు ఇంట్లో నేర్మించుకున్న మరుగుదొడ్డిని వినియోగించుకోవాలని తద్వార వ్యాధులు రా కుండా చూడవచ్చునని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తి పారిశుద్ధ్యంతోపాటు పరిసరాల పరిశుభ్రతను కూడా కాపాడాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీచేశారు. నాయకులు లఘంతోటి మస్తానయ్య, ఆరుగుంట హరిప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, నిరంజ న్‌బాబురెడ్డి, గ్రామప్రజలు,ఆశావర్కర్లు, విద్యార్దులు,ఉపాద్యాయులు,ఆరోగ్య సిబ్బంది,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

ఉదయగిరి నవంబర్ 19 ప్రభాతవార్తఉదయగిరిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ ర్యాలీని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి కుటుం బం పరిశుభ్రతను పాటించినట్లు అయితేఊరు బాగుంటుందని ఆయన చెప్పారు. చిన్నతనం నుండి పిల్లలకు పరిశుభ్రతపైన అవగాహనకల్పిస్తే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్తుజా, తదితరులు పాల్గొన్నారు.

గుండె సంబంధిత వ్యాధులకు వెంటనే శస్త్ర చికిత్స

కావలి రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త అవసరమైన వారికి గుండె సంబంధించిన వ్యాధులకు ఒంగోలు రమేష్ సంఘమిత్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో, అత్యాధునిక వసతులతో, అతి తక్కువ ఖర్చుతో వెంటనే శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని రమేష్ సంఘమిత్ర సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జయరామపై తెలిపారు. కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాలలో ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రమేష్ సంఘమిత్ర హాస్పటల్ వైద్యులు డాక్టర్ జయరామపై, డాక్టర్ బికాష్ సాహు, డాక్టర్ ముఖేష్‌లు మాట్లాడారు. ఇతర గుండె వ్యాధి వైద్యశాలలో ఆపరేషన్ అవసరమైన వారు నెల రోజులు వేచి వుండాలన్నారు. తమ వైద్యశాలలో అడ్మిట్ అయిన వెంటనే గుండె కోతతో పని లేకుండా 9 సెంటిమీటర్‌తో రొమ్ము క్రింద భాగంలో బైపాస్ సర్జరీ అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత డాక్టర్లు, వారి బృందం డిశ్చార్జ్ అయ్యేంత వరకు బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా అన్ని రకాల వ్యాధులకు కావలికి అతి సమీపంలో వున్న ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పటల్‌లో వున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జయరామపై 3 సంవత్సరాల పిల్లల నుండి 90 సంవత్సరాల వృద్ధుల వరకు గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి దాదాపు 9 వేల మందికి గుండె ఆపరేషన్లు చేశారన్నారు. డాక్టర్ జయరామపైకి ఎంతో అనుభవం వుందన్నారు. గుండె కోత లేకుండా అత్యాధునికంగా శస్త్ర చికిత్సలు అతి తక్కువ ఖర్చుతో ఆ వైద్యశాలలో చేయడం జరుగుతుందన్నారు. ఆయన చేసిన శస్త్ర చికిత్సలు మరెవ్వరూ చేయలేదన్నారు. 27 సంవత్సరాల అనుభవం వున్న ఆయన సేవలను వినియో గించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ హరికుమార్, పరిపాలనాధికారి డాక్టర్ ఎన్.శివకుమార్, డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాల గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గ్రందాలయ వారోత్సవాలు ముగింపు

బుచ్చి నవంబర్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం గ్రందాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.వారం మొత్తం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విదా ర్యర్దిని విద్యార్దులకు కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి,ఎంఇఒ దిలీప్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం నేర్చుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రంధాలయ ఇంచార్జి పూర్ణ చంద్రరావు, విద్యార్దిని, విదా ర్యర్దులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటరు నమోదుచేసుకోండి

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 19 ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ 2023లో భాగంగా శని, ఆది వారాల్లో కాంపెయిన్ డేను ఏర్పాటు చేశామని, అర్హులైన వారంతా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ డి.హరిత సూచించారు. స్పెషల్ కాంపెయిన్ డేను నిర్వహిస్తున్న స్థానిక వెంకటేశ్వరపురం ఐటిఐ కళాశాలను కమిషనర్ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పెషల్ కాంపెయిన్ భాగంగా 117- నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలోని అందరూ బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి నూతన ఓటర్ల నుంచి ఫారం 6, 7, 8 క్లెయిమ్‌లను సేకరిస్తారని తెలిపారు. ఈ నెల 9న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును బూత్ లెవల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచామని ఓటర్లు పరిశీలించుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కమిషనర్ సూచించారు. నూతన ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పు చేర్పులకై అవసరమైన అన్ని ఫారముల అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు కృషి చేయండి

నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త: వర్షాకాలపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని సచివాల యాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని హరిత సూచించారు. స్థానిక 53వ డివిజన్ వెంకటేశ్వరపురం సచివాలయాన్ని కమిషనర్ శని వారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ గురించి విచారించారు. కమర్షియల్, ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. సచి వాలయ కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు. విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అం దేలా బాధ్యత వహించాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు.

జడ్‌పిటిసికి మాతృవియోగం

సీతారామపురం నవంబర్ 19 ప్రభాతవార్త మండల జడ్‌పిటిసి సభ్యులు చెరుకుపల్లి రమణారెడ్డి మాతృమూర్తి చెరుకుపల్లి లక్షమ్మ శనివారం మృతి చెందారు . ఈ సందర్భంగా చిన్న నాగంపల్లి గ్రా మంలోని జడ్‌పిటిసి కుటుంబాన్ని రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ వైసిపి రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ కార్యదర్శి పిసి అల్లూరు రాజు ఎస్ఎస్‌డి సంస్థ చైర్మన్ కలివెల ఎలిషాకుమార్,మాజీ ఎంపిపి నేల టూరు అబ్రహాం, మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య పలు వురు ప్రజాప్రతినిదులు నాయకులు ,అధికారులు ,కార్యకర్తలు పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు.

జనసేన ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలు

నెల్లూరు,నవంబరు19 ప్రభాతవార్త-విద్య జనసేన పార్టీ 33వ డివిజన్ ఇన్‌చార్జ్ మనీషా ఆధ్వర్యంలో శని వారం స్వతంత్ర సమర పోరాటయోధురాలు, మహిళా సాధికారతను ప్రపంచానికి చాటి చెప్పిన వీర మహిళ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ పాల్గొని మాట్లాడారు.తమ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చె న్నారెడ్డి సూచనల మేరకు నేడు ఈ వేడుకలను నిర్వహించటం జరిగిందన్నారు. దేశం కోసం, ప్రజలకోసం పాటుపడి ప్రాణాలు అర్పించిన వీరమహిళ ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో మహిళలందరూ వారి వారి సమ స్యల పరిష్కారం కోసం ఆదిపరాశక్తిలా మారాలని పిలుపునిచ్చారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ కుడా మహి ళల భద్రతలకు అధిక ప్రాధాన్యతను ఇస్తారని స్పష్టంచేశారు. సాధారణ మహిళలకు జరిగే అన్యాయాలను ఎదిరించి నిలచేందుకు గతంలోనే తమ అధినేత కామన్‌మెన్ ప్రొటెక్టన్ ఫ్రోన్స్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. అలాగే స్థానికంగా ఉంటే ఇంత మంది మహిళలు తమ పార్టీని బలపరచటం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని అన్నీ వర్గాల ప్రజలు, వైకాపా పాలనలో నానా ఇబ్బందులు పడు తున్నారన్నారు. అసమర్ధ ప్రభుత్వాన్ని ఎదిరించిన వారిని అక్రమకేసులలో అరెస్టు చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌కు పరాభవం తప్పదన్నారు. విలాసవంతమైన జీవితాన్ని వదలి నిస్వార్ధంగా ప్రజా సేవకోసం చ్చిన తమ అధినేతలకు ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం ఇటీవల ఓవె ల్-14 పాఠశాలలో లైంగిక దాడికి గురైన చిన్నారి విషయంలో పోరాటాలు చేసి నింధితుడిని అరెస్టు చేయిం చిన జనసేన లీగల్ కమిటి సభ్యురాలు సుభాషినికి ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలతో ఘ నంగా సత్కరించారు. భవిష్యత్‌లో కూడా మహిళలకు ఏ కష్టం వచ్చినా తమ పార్టీ లీగల్ సెల్ వారికి అం దుబాటులో ఉంటూ న్యాయం జరిగే వరకు పొరాడుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, పెన్నా జిల్లాల మహిళా కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శులు ఆలియా, సావిత్రి, రాధమ్మ, మహిళా నాయుకురాళ్లు కృష్ణవేణి, కస్తూరి, సుజాత, మనీషా, జిల్లా కార్యదర్శులు పూసలమల్లేశ్వరరావు, ప్రశాంత్ గౌడ్, స్థానిక జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

చేజర్ల,నవంబర్19,ప్రభాతవార్త: గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించేందుకోసం అధికారులు ప్రజా ప్రతినిధు లు గడపగడపకు తిరిగి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాన్ని చూపేందుకోసమే ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చేజర్ల ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. శనివారం చేజర్ల మండలం ఏటూరులో జరిగిన గడపగడపకు కార్యక్రమానికి సంబంధించి ముందుగా గ్రామ సభను నిర్వహించారు. సమస్యలపై వినతిపత్రాలను అందజేస్తే వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటివిక్రమ్‌రెడ్డి గ్రామంలో ఇల్లిల్లు తిరిగి ప్రభుత్వ పరిపాలనపై అభిప్రాయాన్ని సేకరించడంతోపాటు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా , దుర్వినియోగమవుతున్నాయా అన్న విషయాన్ని పరిశీలిస్తామన్నారు. వినతిపత్రాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్, ఎపిఎం సృజన, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి లక్ష్మి, సుబ్బరత్నమ్మ, పంచాయతీరాజ్ ఎఇ జయరామిరెడ్డి, పలు శాఖల అధికారులు, సర్పంచ్ నాగభూషణమ్మ, వైసిపి నాయకులు ఉగ్గుమూడి రఘురామిరెడ్డి, ఎన్.దయాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేలంలో చెరువును దక్కించుకున్న బొద్దుకూరు

అనంతసాగరం,నవంబర్19ప్రభాతవార్త: అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామంలో శనివారం గ్రామ సచివాలయంలో విస్తరణాధికారి తిరుపతయ్య ఆధ్వర్యంలో చెరువుకు వేలంపాట నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లు షరతులను చదివి వినిపించారు. అనంతరం చెరువు వేలంపాట నిర్వహించగా ఆరుమంది పాటలో పాల్గొన్నారున. ప్రభుత్వం నిర్ణయించిన ఏడు లక్షల రూపాయలతో పాట మొదలుకాగా స్థానిక వైసిపి నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వర్లురెడ్డి ఏడులక్షలా పన్నెండువేలకు పాటపాడి చెరువును దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అరుణ్‌కుమార్; గ్రామస్తులు మహేశ్వర్‌రెడ్డి, నర్శింహారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఒ నూతన పాలకవర్గం ఎంపిక

వింజమూరు,నవంబర్19ప్రభాతవార్త: వింజమూరు ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శనివారం ఎపి ఎన్‌జిఒ తా లూకా యూనిట్ పాలకవర్గం సభ్యులను అధ్యక్షులు బొమ్మతట్టు శ్రీహరి, సహా య ఎన్నికల అధికారి గా షేక్ రియాజ్‌లు నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. వింజమూరు యూనిట్ అధ క్షుడిగా వెలుగోటి మధు, ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా రాచూరి సురేష్, ఉపాధ్యక్షులుగా కె.పద్మా వతి, షేక్ సుభాని, ఎ.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా వై.శేషాద్రి, డి.అజయ్‌కుమార్, ఎ.దీప్తి ,మహిళా జాయింట్ సెక్రటరీగా టి.పద్మావతి, కోశాధికారిగా షఫిలను ఎంపిక చేశారు. ఎన్నికల పరిశీలకురాలిగా కరు ణ వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని తాలూకా యూనిట్‌ఫరిధిలోని ఉద్యోగులు ఘ నంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో వింజమూరు ఉప ఖజానాధికారి దయాకర్, ఇలియాజ్, ఉదయగిరి యూనిట్ ప్రధాన కార్యదర్శి రియాజ్, మండల పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

వింజమూరులో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వింజమూరు,నవంబర్19,ప్రభాతవార్త: భారతదేశ తొలి మహిళాప్రధాని, దేశం లోనే ఉక్కుమహిళగా పేరుతె చ్చుకొని అందరికీ ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 150వ జ యంతి వేడుకలను శనివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శి మద్దూరి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పంచాయతీ పరిధిలోని సుజాతనగర్ సమీపంలోని యాచకులు నివాసముంటున్న ప్రాంతంలో వారి మధ్య ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించి పండ్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల,పేద ప్రజల నాయకురాలిగా ఎంతో కీర్తిని ఇందిరాగాంధీ సంపా దించుకున్నారన్నారు. ఆమె పాలనలో పేదలందరికీ పక్కా ఇళ్ళు నిర్మించి భూమిలేని పేదవారికి భూములు పంచి ప్రపంచ పటంలో భారతదేశాన్ని నెంబర్-1గా నిలిపారన్నారు. కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ సహకారంతో ఆధార్ సేవలు

అనంతసాగరం,నవంబర్19ప్రభాతవార్త: అనంతసాగరం మండలం పడమటికంభంపాడు గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య ఆధ్వర్యంలో ఆధార్‌సేవలు నిర్వహజంచారు. ఈ సందర్భంగా లావ ణ్య మాట్లాడుతూ గ్రామంలో ఎంతోమంది ఆధార్‌సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయమై ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్‌కు విన్నవించగా ఆయన ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన ఎంపిడిఒకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, విఆర్ఒ అశోక్, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర లు పాల్గొన్నారు.

చుంచులూరివాసి మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం

మర్రిపాడు,నవంబర్19ప్రభాతవార్త: చుంచులూరు గ్రామానికి చెందిన వనం రాజేంద్రప్రసాద్ కడప ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో ట్రాన్స్ ఫ్యూజియన్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితుల య్యారు. చుంచులూరు గ్రామ రెవెన్యూ సహాయకుడు వనం నర్శింహులు కుమారుడైన రాజేంద్రప్రసాద్ ఎంబిబిఎస్ తిరుపతిలోని ఎస్‌వి మెడికల్ కాలేజీలోను, ఎండి పంజాబ్‌లోనుచేశారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడంపట్ల గ్రామ స్తులు , బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డిపై చంద్రబాబునాయుడు అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కావలి, నవంబరు 19 ప్రభాతవార్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశా రు. కావలి వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, జంపాని రాఘవులు, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, కొమరి రాజులు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కర్నూలు పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పేదలకు సంక్షేమ పాలన అందించడాన్ని జీర్ణించుకోలేక అధికారం దక్కదనే అక్కసుతో చంద్రబాబు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబునాయుడు హుందాగా వుండాలే కానీ ఈ విధంగా ప్రజల మీద అసహనం వ్యక్తం చేయడం మంచిది కాదన్నారు. చంద్రబాబునాయుడు వళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరికలు చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆయన గెలవాలని, ప్రజలకు మేలు చేయాలని లేదన్నారు. చంద్రబాబుని గెలిపించేందుకు మాత్రమే తహతహలాడుతున్నాడన్నారు. ఈసారి టిడిపి నాయకులు మాట్లాడినా కానీ జనసేన పార్టీ నాయకుల చేత మాట్లాడించినా పద్దతిగా వుండదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం అహ ర్నిశలు శ్రమిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి రాబోవు 30 ఏళ్ల వరకు ము ఖ్య మంత్రిగా కొనసా గుతారన్నారు. రా ను న్న ఎన్నికలలో వైసిపి పార్టీ 175 నియోజ కవర్గాలలోగెలు స్తుం ద న్నారు. కావలి శా సనసభ్యులు రా మిరెడ్డి ప్రతా ప్‌కుమా ర్‌రెడ్డి రాబోవు ఎన్నిక లలో 30 వేల మెజా ర్టీతో గెలు పొందు తారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.